జిల్లాలో పురుషుల కంటే మహిళ ఓటర్లే అధికం

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : జిల్లాలో తుది ఓటర్ల జాబితాను అధికారులు ప్రకటించారు. జిల్లాలో పురుషులకంటే మహిళ ఓటర్లే అధికంగా ఉన్నారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 948669 మంది ఉండగా మహిళలు 480166, పురుషులు 468422 మంది ఓటర్లు ఉన్నారు. జిల్లాలోని సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాలకు గానూ ఓటర్ల వివరాలు ఇలా ఉన్నాయి. హుస్నాబాద్‌లో 242182 మంది ఓటర్లు ఉండగా పురుషులు 119763 ,మహిళలు 122415 మంది ఇతరులు 4 ఉన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో 233733 మంది ఓటర్లుకు గానూ పురుషులు 115346, మహిళలు 118317, ఇతరులు 70 మంది ఓటర్లు ఉన్నారు. దుబ్బాకలో 198100 మంది ఓటర్లకు గానూ పురుషులు 97019, మహిళలు 101081 మంది ఓటర్లు ఉన్నారు. గజ్వేల్‌లో 274654 మంది ఓటర్లు ఉండగా పురుషులు 136294, మహిళలు 138353, ఇతరులు 7 మంది ఓటర్లు ఉన్నారు. జిల్లాలో గజ్వేల్ మహిళల ఓటర్లు 138353 అత్యధికంగా ఉండగా దుబ్బాకలో 101081 తక్కువగా ఉన్నారు. పురుషుల్లో గజ్వేల్ 138353 అత్యధికంగా ఉండగా దుబ్బాకలో 101081 తక్కువగా ఉన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు

పాపన్నపేట, నవంబరు 13, ప్రభాతవార్త: మండలం లోని ఏడుపాలయ వనదూర్గ భవాని మాత ఆల యం ఆదివారం భక్తులతో కిటకిట లాడింది. ఆలయానికి హైకో ర్టు ఉపలోకాయుక్త న్యాయమూర్తి నిరంజన్‌రావు దంపతు లు, సంగారెడ్డి జిల్లా ఎన్నికల అబ్జర్వార్, లక్నో కలెక్టర్ ప్రవీణ్‌కు మార్‌లు వనదుర్గను దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ప్రముఖులను ఆలయ మర్యాదల తో అలయ అర్చకులు, ఆలయ ధర్మక ర్తలు స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుం డగా ప్రముఖులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు ప్రముఖులకు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసా దాలు అందించి ఘనంగా సత్కరించారు.

వనదుర్గమ్మను దర్శించుకుంటున్న హైకోర్టు న్యాయమూర్తి నిరంజన్‌రావు దంపతులు, ఎ న్నికల అబ్జర్వార్,లక్నోకలెక్టర్ ప్రవీణ్‌కుమార్

బిఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరన్ నామినేషన్ తిరస్కరించాలి!

రిటర్నింగ్ అధికారికి కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు

జోగిపేట, నవంబర్ 13, ప్రభాతవార్త: అఫిడవిట్‌లో సరైన వివరా లు చూపలేదంటూ బిఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరన్ నామినే షన్‌ను తిరస్కరించాలని రిటర్నింగ్ అధికారిని కాంగ్రెస్ అభ్యర్థి ఏజెంట్లు అద్దంకి వీరన్న, అనిల్‌రెడ్డి, హైకోర్టు న్యాయవాదులు రాం బాబు, శ్రీధర్‌లు డిమాండ్ చేయటంతోపాటు ఈమేరకు రిటర్నింగ్ అధికారి పాండుకు ఫిర్యాదు చేశారు. సోమవారంనాడు నామినేషన్ల పరిశీలనలో కాంగ్రెస్ అభ్యర్థి ఏజెంట్లు బిఆర్ఎస్ అభ్యర్థి అఫిడవి ట్‌లో చూపని పలు విషయాలు ఎత్తిచూపారు. ముఖ్యంగా బిఆర్ ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరన్ తన అఫిడవిట్‌లో పూర్తి వివరాలు పొందుపరచలేదని తెలిపారు. 2021-2022 సంవత్సరంలో తన వార్షిక ఆదాయం జీరోగా చూపించారని పేర్కొన్నారు. 2021-2022లో శాసనసభ్యుడిగా ఆయన జీతం తీసుకోలేరా అని, అ లాగే వ్యవసాయ భూమికి సంబంధించి రైతుబందును వాపస్ చేశా రా అని ఆర్వోను ప్రశ్నించినట్లు తెలిపారు. అట్లాగే తనకు కుమా రుడు ఉన్నప్పటికీ ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొనలేదని తెలిపారు. ఎన్నికల అఫిడవిట్‌లో సమగ్రమైన వివరాలు పొందుపర్చాల్సి ఉన్నప్పటికీ, ఈ విషయాలు విస్మరించినందున బిఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్‌ను తిరస్కరించాలని ఆర్వోకు ఫిర్యాదు చేశామని, చర్య లు తీసుకోకుంటే హైకోర్టును ఆశ్రయిస్తామని వారు తెలిపారు. అం తేకాకుండా ఈ విషయమై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయనున్నా మని వారు పేర్కొన్నారు.

రెండు నామినేషన్‌ల తిరస్కరణ

జహీరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త: ఈ నెల 30వ తారీ ఖున జరిగే శాసన సభ ఎన్నికలను పురష్కరించుకుని జహీరాబాద్ ఎసిసి స్థానంకు నామినేషన్ దాఖలు చేసిన రెండు నామినేసన్‌లను తిరస్కరించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకారెడ్డి తెలిపారు. జహీరాబాద్ స్థానానికి ఆయా పార్టీల నాయకులు, స్వతంత్ర అభ్యర్థులు 30 నామినేషన్‌లను దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. దాఖలయిన నామినేషన్‌లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ చంద్ర శేఖర్ తరపున నామినేషన్ దాఖలు చేసిన ఆగమ ప్రమీల, స్వతం త్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన బేకరీ సిద్దన్నల నామినేషన్‌లను తిరస్కరించినట్లు వెంకారెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 14,15 తారీ ఖు వరకు నామినేసన్‌ల ఉప సంహరణ గడువు ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకారెడ్డి పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటింది

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

కొమురవెల్లిలో కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

కొమురవెల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త : రాష్ట్ర శాసన సభకు ఈనెల 30న జరిగే ఎన్నికల్లో భాగంగా సీపీ ఆదేశాల మేరకు సోమవారం కొమురవెల్లి మండల కేంద్రంలో చేర్యా ల సీఐ సత్యనారాయణరెడ్డి, ఎస్ఐ నాగరాజు, చేర్యాల ఎస్ఐ భాస్కర్‌రెడ్డిల ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు, పోలీసు సిబ్బందితో కలిసి కవాత్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సత్యనారా య ణరెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయు ధం లాంటిందన్నారు. ప్రశాంత వాతావరణంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవడానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా నెల 30న పోలింగ్ రోజున ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కు ను ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా నచ్చిన వ్యక్తి ఓటు వేసే ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తున్నామన్నారు. ఓటు విషయంలో ఎవరైనా బెదిరింపులకు పాలుపడితే వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని లేదా పోలీసు కంట్రోల్ రూం 8712667100 లేదా 100 కాల్ చేయాలన్నారు. మద్యానికి, డబ్బులకు ఇతర వస్తువులకు బానిసలు కావొద్దని నచ్చిన, మెచ్చిన అభ్యర్థికి నిజాయితీగా, నిర్భయంగా ఓటు వేసి ఓటింట్ శాతాన్ని పెంచాలన్నారు. ప్రశాంతవంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రవర్తన నియమావళి కోడ్ అఫ్ కండక్ట్ ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఎన్నికలకు సంబంధించి ఏదైనా ఫిర్యాదు ఉంటే టోల్ ఫ్రీ నంబరు 1950కి ఫోన్ చేయాలన్నారు.

వరుస వలసలతో జోరందుకున్న బిజెపి

దుబ్బాక, నవంబర్ 13, ప్రభాతవార్త: ఎన్నికల నోటిఫికేషన్ నాటి నుండి దుబ్బాక నియోజకవర్గంలో బిజెపిలోకి బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో వలసలు రావడంతో దుబ్బాక నియోజకవర్గంలో బిజెపి జోరం దుకుంది. సోమవారం దుబ్బాక పట్టణంలో ఎమ్మెల్యే రఘునంధన్ రావు వసతి గృహంలో మండల పరిధిలోని పద్మనాభునిపల్లి గ్రామం నుండి యువకులు అలాగే చెల్లాపూర్ వార్డు నుండి ప్రము ఖులు ఎమ్మెల్యే రఘునంధన్ రావు ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చెరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి కేవలం రఘునంధన్ రావుతోనే సాధ్య మని, పేద ప్రజల కోసం అసెంబ్లీలో కొట్లాడే నాయకుడున్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన మూడు సంవత్సర కాలంలోనే దుబ్బా కను ఇంతలా అభివృద్ధి చేస్తే మరో ఐదు సంవత్సరాలు అధికారం కట్టబె డుతే దుబ్బాక నియోజకవర్గాన్ని రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చి దిద్దు తాడన్నారు. మా గ్రామాలాభివృద్ధి కోసం బిజెపిలో చేరడం జరిగిం దన్నారు. పరుశురాం యాదవ్, పోన్న బోయిన స్వామి యాదవ్, సత్తు విష్ణువర్ధన్ రెడ్డి, బాలు, ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

పార్టీ కండువ కప్పుతున్న రఘునందన్ రావు

చోరీ కేసును ఛేదించిన పోలీసులు

కేసు వివరాలను వెల్లడిస్తున్న జిల్లా ఎస్పి రూపేష్ చెన్నూరి

జహీరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త: తాళం వేసిన ఇంటి తాళ్లు పగలకొట్టి బం గారు నగలను తస్కరించిన కేసును పోలీసులు చేధించారు. ఇందుకు సంబంధించి ఆదివా రం పట్టణంలోని పోలీసు ఠాణాలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జిల్లా ఎస్పి సిహెచ్ రూపేష్ చెన్నూరి డిఎస్పి రఘు, సిఐ బి రాజు, ఎస్ఐ కే శ్రీకాంత్‌లతో కలిసి కేసు వివరాలను వెల్లడించారు. ఈ నెల 9వ తారీఖున పట్టణంలోని ఎన్‌జిఓ కాలనీకి చెం దిన ఉపాధ్యాయులైన భార్య భర్తలు మహ్మద్ ఇమ్రాన్ ఆహ్మద్ ఖాన్ ఇంటికి తాళం వేసి పాఠశాలలకు విధి నిర్వాహణకై వెళ్లారన్నారు. మధ్యాహ్నం సమయంలో దుండగులు ఇం ట్లోకి చొరబడి ఇంట్లో దాచుకున్న 13 తులాల బంగారు నగలను దొంగిలించుకుపోయా రన్నారు. అదే రోజు బాధితుడు ఉపాధ్యాయులు మహ్మద్ ఇమ్రాన్ ఖాన్ స్థానిన పోలీసు ఠాణాలో ఫిర్యాదు అందించారన్నారు. ఆ ప్రాంతం లోని సిసి కెమెరాలను, పరిసరాలను పరిశీలించిన పట్టణ సిఐ రాజు, ఎస్ఐ శ్రీకాంత్‌లు చోరికి పాల్ప డిన మైనర్ బాలుడిని ఆదివారం పట్టణంలోని మహిఫిల్ హోటల్ వద్ద అదుపులోకి తీసుకుని, బాలుడి వద్ద నుంచి 13 తులాల బంగారు నగల ను స్వాధీనం చేసుకున్నామన్నారు. మైనర్ బాలు డిని దొంగతనానికి ప్రేరేపించిన బాలుడి పెద్దమ్మ రేఖ, ఆమె తనయుడు ప్రేమ్‌లు పరారీలో ఉన్నారన్నారు. రెండు రోజుల వ్యవధిలోనే కేసును చేధించిన సిఐ, ఎస్ఐ, సిబ్బందిని ఎస్పి అభినందిస్తూ నగదు అవార్డును అందచేశారు. ఇదిలా ఉండగా శాసన సభ ఎన్నికల ను పురష్కరించుకుని ఎమ్మెల్యే అభ్యర్థులు, ఆయా పార్టీల నాయకులు ఎన్నికల కమిషన్ రూపొందించిన నియమావళిని విధిగా పాటించాలని ఎస్పి రూపేష్ చెన్నూరి వివరిం చారు. రిటర్నింగ్ అధికారి అనుమతి లేకుండా వాహనాలను నడుపరాదని, డిజే సౌండ్‌పె ద్దగా పెట్టి ఇతరులకు ఇబ్బందులు కల్గించవద్దని సూచించారు.

12 తులాల బంగారు నగలు స్వాధీనం

బంగారు నగల దృశ్యం

ఎర్రవల్లిలో ఘనంగా సదర్ కార్యక్రమం

కార్యక్రమంలో పాల్గొన్న ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

ఎర్రవల్లిలో సదర్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

మర్కుక్, నవంబర్ 13 (ప్రభాతవార్త): మండల పరిధిలోని సిఎం దత్తత గ్రామం ఎర్ర వల్లిలో ఆదివారం రాత్రి యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో జరిగిన సదర్ కార్యక్రమాన్ని వీక్షించేం దుకు గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు తరలివచ్చారు. అనంతరం ఈ కార్యక్ర మానికి విచ్చేసిన అతిథులను యాదవ సంఘం ప్రతినిధులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ఎర్రవల్లి గ్రామంలో యాదవులు సదర్ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో జెడ్‌పిటిసి యెంబరి మంగమ్మ రాంచంద్రం, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, ఎంపిపి పాండుగౌడ్, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ భాగ్య బిక్ష పతి, ఎంపిటిసి ధనలక్ష్మి కృష్ణ, ఉపసర్పంచ్ కనకయ్య, యాదవ సంఘం మండల అధ్యక్ష డు ప్రవీణ్, నాయకులు పుట్ట రవి, శ్రీశైలం, సాయిని మహేష్, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పుట్‌వెర్ షాప్‌లో అగ్నిప్రమాదం

ప్రమాదంలో కాలి బుడిదైన సామాగ్రి

దుబ్బాక, నవంబర్ 13, ప్రభాతవార్త: దీపావళి పండుగ రోజు చెప్పుల ఫాపులో అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలోని ఆదివారం చోటు చేసు కుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దడిక యాదగిరి సాయిరాం పుట్‌వెర్ ఫాపు గత 15 సంవత్స రాలుగా అక్బర్‌పేట భూంపల్లిలో నడుపుతూ తన కుటుం బాన్ని పోషించుకునే వాడన్నారు. దీపావళి పండుగ రోజు సాయంత్రం 6 గంటలకు తన షాప్ మూసివేసి ఇంటికి తిరిగి వెళ్ళాడు. అందజా రాత్రి 9 గంటలకు సమయంలో షాపు లో నుండి పొగలు బయటకి రావడంతో స్థానికులు గమనించి షాప్ యాజమానికి, ఫైర్ స్టేషన్‌కి సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పారు. అప్పటికే పుట్‌వెర్ షాప్ లోని సామాగ్రి పూర్తిగా కాలిబూడిదయింది. ఈ అగ్ని ప్రమాదంలో బిల్డింగ్ కూడా పూర్తిగా దెబ్బతింది. ఈ షాప్ పక్కన మరో నాలుగు షాపులు ఉన్న వాటికి ఏలాంటి ప్రమాదం జరుగలేదు. అగ్ని ప్రమాదంలో కాలి బూడిదైన సామాగ్రి సుమారుగా 10 లక్షల వరకు ఉంటుందని యాజమాని తెలిపారు. ప్రభుత్వం తమరిని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

రామేశ్వరంపల్లి గ్రామంలో ఘోరం

ప్రియునితో కలిసి భర్తను చంపిన భార్య

దుబ్బాక, నవంబర్ 13, ప్రభాతవార్త: ప్రియునితో కలిసి తన భర్తను హతమార్చిన సంఘ టన సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని రామేశ్వంపల్లి గ్రామంలో సోమవారం జరిగింది. గ్రామాస్తు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మైలి నవీన్ కుమార్ (35) గల వ్యక్తి గత 10 సంవత్సరాల కిత్రం చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామ నుండి ఉదయరాణి అనే మహిళాతో వివాహం జరిగింది. 7 సంవత్సరాలుగా వీరి వివా హం జీవితం సాపిగా సాగింది. గత 3 సంవత్సరాల నుండి భార్య భర్తల మధ్య తరుచు గొడవాలు జరిగేవి. ఇదే గ్రామంలో ఒక యువకుడితో నవీన్ భార్య అక్రమ సంబంధం పెటుకోవడం జరిగింది. ఆదివారం దీపావళి పండుగ రోజు తన భర్తకు, తన ప్రియుడితో మద్యం బాగ త్రాగించి మద్యం మత్తులో ఉన్న భర్తను భార్య, ప్రియునితో కలిసి రాత్రి సమయంలో హతమార్చరు. భర్త మృత దేహాన్ని ఎవరికి అనుమానం రాకుండా ఇంటిలో ఉంచారు. సోమవారం ఉదయం తన భార్త మరణించాడని ఇరువురికి తెలిపింది. మృతుని సోదరుడికి అనుమానం రావడంతో విచారణ జరిపించాలని పోలీసులను కోరగా క్లూస్ టీం, డాగ్స్‌తో విచారణ చేపట్టగా నిందితులను గుర్తించడం జరిగింది. మృతుని భార్య, ప్రియునితో ఇద్దరం కలసే హత్య చేయడం జరిగిందని ఒప్పుకోవడం జరిగింది. నిందు తులు పోలిసుల కష్టడిలో ఉన్నారు. నవీన్ కుమార్‌కి ఇద్దరు ఆడపిల్లలు, 14 నెలల కుమా రుడు కలరు. చిన్నారులను చూసి ఇరుగుపొరుగు వారు కంట తడి పెట్టుకున్నారు. భార్య తప్పుడు మార్గం ఎంచుకోవాడమే కాకుండా భర్తను హతమార్చడంతో పిల్లల భవిష్యత్ అగమ్యగోచరంగా మారిందన్నారు. పసి పిల్లలకు ఆలనపాలన చూసేది ఎవరో అని కంట తడిపెట్టుకున్నారు. కసాయి తల్లి కడుపులో పుట్టిన బంగారం లాంటి పిల్లల భవిష్యత్ ఎలా ఉంటుందో అని గ్రామస్తులు, బందువులు బాదపడ్డారు. కేసు నమోదు చేసి దర్యాపు చేపట్టడం జరిగింది భూంపల్లి ఎస్ఐ భూవనేశ్వర్ రావు తెలిపారు.

సృజన్‌కుమార్‌ను సన్మానించిన ఏసిపి రమేష్

సృజన్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఏసిపి రమేష్

గజ్వేల్, నవంబర్ 13 (ప్రభాతవార్త): తెలంగాణ మోడల్ స్కూల్ జగదేవ్‌పూ ర్‌లో విద్య నభ్యసిస్తున్న సిహెచ్.సృజ న్‌కుమార్‌ను గజ్వేల్ ఏసిపి రమేష్ సోమవారం సన్మానించారు. గజ్వేల్ మండలం ధర్మారెడ్డిపల్లి గ్రామానికి చెం దిన సృజన్‌కుమార్ అండర్-17 నేషన ల్ వాలీబాల్ గేమ్స్‌లో ఆడినాడు. సృజ న్‌కుమార్‌కు గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ సంతోష్‌కు మార్ వాలీబాల్ కోచ్‌గా మెలకువలు నేర్పించాడు. ఈ సంవత్సరం అండర్-17 నేషనల్ గేమ్స్ వాలీబాల్ శ్రీనగర్ జమ్మూ కాశ్మీర్‌లో నిర్వహించడం జరిగిందని తెలిపారు. నేషనల్ గేమ్స్‌లో పాల్గొ న్నందుకు సృజన్‌కుమార్‌ను గజ్వేల్ ఏసిపి రమేష్ అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ సృజన్‌కుమార్ భవిష్య త్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడలపై ఆసక్తి ఉన్న పిల్లలను తల్లిదండ్రులు ప్రోత్స హించాలని సూచించారు. కోచింగ్ ఇచ్చిన కానిస్టేబుల్ సంతోష్ కుమార్‌కు సృజన్‌కుమార్ తండ్రి స్వామి కృతజ్ఞతలు తెలిపారు.

పట్టుబడిన నగదును తిరిగి చెల్లించిన జిల్లా గ్రీవెన్స్ కమిటీ

మెదక్ అర్బన్, నవంబర్13 ప్రభాతవార్త:

ఫ్లయింగ్ స్క్వాడ్ టీంల ద్వారా పట్టుబడిన నగదు రూ.1,55, 28,940 నుండి రూ. 1,37,88,870 నగదు చెల్లించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిసా సోమ వారం ఒక ప్రకటనలో తెలిపారు. 09-11-23 వరకు తెలంగాణ రాష్ట్ర సాధారణ ఎన్ని కలు 2023 నేపథ్యంలో మెదక్ జిల్లా పరిధిలోని జిల్లా గ్రీవెన్స్ కమిటీ తేదీ 09-10-2023 నుండి 13-11-23 వరకు 60 దరఖాస్తులు, జిల్లా వాప్తంగా ఉన్న పోలీసు అధికా రులు, ఫ్లయింగ్ స్క్వాడ్ టీంల ద్వారా 50 వేల కంటే ఎక్కువగా డబ్బులు ఉండి పట్టుబడి వచ్చిన దరఖాస్తుల విలువ రూ.1,54,14,890 అందులో నుండి 51 దరఖాస్తులకు సంబంధించిన వ్యక్తులు తగిన ఆధారాలు చూపిన తరువాత జిల్లా గ్రీవెన్స్ కమిటీ, మెదక్ జిల్లా ద్వారా పరిష్కరించిన, తరువాత సంబంధీకులకు రూ.1,37,88,870 చెల్లించడం జరిగింది. మిగతా దరఖాస్తులు తగిన ఆధారాలతో సంబంధితులు ఇచ్చిన వెంటనే జిల్లా గ్రీవెన్స్ కమిటీ, మెదక్ జిల్లా ద్వారా పరిష్కరించి చెల్లించబడునని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తెలిపారు.

జిల్లా గ్రీవెన్స్ కమిటీ మెదక్ జిల్లా అధికారులు, ఎ.శ్రీనివాస్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, డీఆర్‌డీఏ మెదక్ 9281484100, జిల్లా ఆడిట్ అధికారి, జి. రాకేష్ 994821 3828, జిల్లా ట్రెజరరీ అధికారి జిల్లా చిన్న సాయిలు 77993 4150, ఫ్లయింగ్ స్క్వాడ్ టీం ద్వారా ఎవరికైనా ఏదైనా సమస్య ఉత్పన్నమైనచో పైన పేర్కొనబడిని అధికారులను సంప్రదించాలని తెలిపారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

జోగిపేట, నవంబర్ 13, ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల కు సంబంధించి జోగిపేటలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను రిటర్నింగ్ అధికారి పాండుతో కలిసి ఎన్నికల అబ్జర్వర్ దీపక్ సిగ్లా పరిశీలించారు. సోమవారంనాడు ఆయన జోగిపేటకు వచ్చిన సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఐదు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాల న్నా రు. వృద్ధులు, దివ్యాంగులకు కావాల్సిన ఏర్పాట్లు విష యంలో అలక్ష్యం చేయొద్దన్నారు. అంతకుముందు జోగిపే టలోని ఆర్వో కార్యాలయంలో కొనసాగుతున్న నామినేషన్ల పరిశీలన ప్రక్రియను ఆయన పరిశీలించారు. మొత్తం నామినేషన్లు వచ్చాయి, నియోజకవర్గంలో ఓటర్లు, పోలిం గ్ కేంద్రాలు తదితర విషయాలను ఆయన తెలుసు కున్నా రు. ఈ సందర్భంగా ఆయన వెంబడి తహశీల్దారు ఆం టోని ఉన్నారు.

జహీరాబాద్‌లో..

జహీరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త: ఈ నెల 30వ తారీఖున జరిగే శాసన సభ ఎన్నికలను పురష్కరించుకుని ఓటర్లు తమ ఓటును ప్రశాంత వాతావరణంలో సద్వినియో గం చేసుకునేలా, ఎన్నికలు పకడ్బందీగా జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని ఎన్నికల పరిశీలకులు పవన్‌కుమార్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకారెడ్డిని ఆదేశించారు. సోమవారం పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను, స్ట్రాంగ్ రూంలను పవన్‌కు మార్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పవన్‌కుమార్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన సౌకర్యాలు (తాగు నీరు, విద్యుత్ వెలుతురు) కల్పించేలా చూడాల్సి న అవసరం ఉందన్నారు. కార్యక్రమం లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకారెడ్డి, డిఎస్పి వి రఘు, సిఐ బి రాజు, తహసీల్దార్ ఎస్ రవీందర్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న అబ్జర్వర్ దీపక్ సిగ్లా

ఆదర్శ విద్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అబర్జర్వర్ పవన్‌కుమార్

పోలింగ్ తేదీ స్టిక్కర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

పోలింగ్ తేదీ స్టిక్కర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 13, ప్రభాతవార్త: పోలింగ్ తేది స్టిక్కర్‌ను సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ ఆవిష్కరించారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్ట ణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లతో కలిసి స్టిక్కరు ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ ప్రతి ఓటరు ఈ నెల 30 వ తారీఖున విధిగా ఓటును వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ తేది స్టిక్కర్ కళ్ల ముందు కనిపించేలా ప్రతి ఇంటికి స్టిక్కర్‌ను అతికించి, ఓటు వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ నెల 14వ తారీఖు నుంచి జిల్లాలోని ప్రతి గ్రామం, వార్డులతో ఇంటింటికి విధిగా స్టిక్కరు అతికించేట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్య క్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, స్వీప్ నోడల్ అధికారి అఖిలేష్‌రెడ్డి, డిఆర్ఓ నగేష్, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ఆందోళన చేస్తే బైండోవరా

సిపిఎం నేతలు

సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 13, ప్రభాతవార్త: గుం డాలు, రౌడీలను, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని బైండోవర్ చేయాలి కాని ప్రజా సమస్యలపై పోరాడితే బైండో వర్ చేయడం ఏమిటని సిపిఎం నేతలు అతిమేల మాణిక్, యం యాదగిరిలు ప్రశ్నించారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్‌కు సిపిఎం నేతలు అతిమేల మాణిక్, యం యాదగిరిలు హాజరయిన సం దర్భంగా వారు ఆందోళన, విచారం వ్యక్తం చేస్తూ ప్రజా స్వా మ్య పద్ధతిలో ఆందోలన, ఉద్యమాలు చేసే సిపిఎం నేతలను బైండోవర్ చేయడం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఎం నేతల బైండోవర్‌ను అధికారులు వెంటనే ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశారు. నిర్భంధాలతో ప్రజా ఉద్యమా లను ఆపలేరని గుర్తు చేశారు.

ఆర్‌వో కార్యాలయాన్ని సందర్శించిన ఎన్నికల పరిశీలకులు

రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోనామినేషన్‌ల స్క్రూట్నిని పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల పరిశీలకులు బిపి ఐఏఎస్ పృధ్వీరాజ్ తదితరులు

నర్సాపూర్, నవంబర్ 13, ప్రభాతవార్త: నర్సాపూర్ నియో జకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని సోమ వారం జిల్లా ఎన్నికల పరిశీలకులు బిపి ఐఏఎస్ పృధ్వీ రాజ్ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల పరిశీలకులు బిపి ఐఏఎస్ పృధ్వీరాజ్‌కు జిల్లా అదనపు కలెక్టర్ రమేశ్ తో పాటు ఆర్డీఓ శ్రీనివాసులు తదితర అధికారులు స్వాగతం పలికా రు. ఈసందర్భంగా ఎన్నికల పరిశీలకులు ఆర్‌వో కార్యాలయం లోని రికార్డుల ను, నామినేషన్‌లను పరిశీలించారు. ముఖ్యంగా ఈ రోజు న

ప్రజా కవి కాళోజీ సేవలు మరువలేనివి

సైఫాబాద్, నవంబరు 13 ప్రభాతవార్త: ప్రముఖ ప్రజా కవి కాళోజీ నారాయణరావు తన రచనల ద్వారా తెలంగాణ యువతను మేల్కొలిపారని, తెలంగాణ సాధన కోసం నిరంతరం రచనలు చేశారని భారత జాతీయ లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు కొనియాడారు. కాళోజీ వర్ధంతిను పురస్కరించుకుని సోమవారం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై తన రచనల ద్వారా వెలుగెత్తి చాటి యువతలో చైతన్యం తీసుకువచా ్చరని ఆయన వివరించారు. కాళోజి పోరాటాన్ని, రచనలను స్ఫూర్తిగా తీసుకుని నేటి యువతరం అన్యాయాలను ఎదిరించాలని పిలుపునిచ్చారు. కాళోజి తెలంగాణ కోసం చేసిన పోరాటాలను, రచనలు తెలంగాణ ప్రజలు ఎన్నటికి మరువలేరని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజేష్, శారద, యాదయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతాం

డా.వి.ఎల్.రాజు హెచ్చరిక

సమావేశంలో మాట్లాడుతున్న డా.వి.ఎల్.రాజు

సైఫాబాద్, నవంబరు 13 ప్రభాతవార్త: సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా రాజ్యాం గ స్ఫూర్తికి విరుద్ధంగా డా.బి.ఆర్. అంబే ద్కర్ అశయాలకు భిన్నంగా మనువాద దోపిడీ శక్తులు ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో చేపడతున్న ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని మాల మహానాడు జాతీయ కమిటి హెచ్చరించింది. వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టినా, దానికి మద్దతు ఇచ్చిన రాజకీయ పార్టీలను సమాధి చేస్తామని కమిటి జాతీయ అధ్యక్షుడు డా.వి.ఎల్.రాజు హెచ్చరించారు. సోమవారం హిమాయత్‌నగర్‌లో పరివర్తన లా ఛాంబర్స్‌లో జరిగిన మీడియా సమావే శంలో ఆయన మాట్లాడుతూ మంద కృష్ణమాదిగ చేపట్టిన ఎంఆర్‌పిఎస్ ఉద్యమం ఆవాస్తవాల పునా దులపునాదులపై వచ్చిందని, తెలంగాణ రాష్ట్రంలో మాదిగలు అన్నిరంగాలలో అభివృద్ధి చెందారని, విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో ముందువరసలో ఉన్నారని ఆరోపించారు. ఎస్సీ రిజర్వేషన్లలో అన్ని మాదిగజాతి అనుభవించిందని, నిజానికి మాల, ఉపకులాలు అన్ని రంగాలలో వెనుక బడి ఉన్నారని పూర్తిగా అన్యాయం జరిగిందన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి దిష్టిబోమ్మలను దగ్ధం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి, నవంబరు 13 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని అలవర్చుకోవాలని చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సింగారపు రమేశ్ గుప్త అన్నారు. సోమవారం చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సింగారపు రమేశ్ గుప్త ఆధ్వర్యంలో స్థానిక వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాల యం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్న దాన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగిం చారు. కార్యక్రమంలో అన్నదాతలు ప్రొద్దు టూరి నరసింహారావు, ఎం.శంకరయ్య, వీ.బాలయ్య, సంఘం ప్రధాన కార్యదర్శి చేపూరి లక్ష్మణ్, కోశాధికారి సిహెచ్.శ్రీనివాస్, అదనపు కార్యదర్శి ఏ.బాలకుమార్, ప్రాజెక్టు చైర్మన్ టి.రవీందర్‌గుప్త, గుడిశెట్టి శంకరయ్య, సభ్యులు పల్లెర్ల రమేశ్, సురేందర్‌గుప్త, బాలచందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అన్ని దానాలలోకంటే అన్నదానం గొప్పదని, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంఘం సభ్యులు చురుగ్గా పాల్గొనాలన్నారు.

మాగంటి, అజారుద్దీన్‌ల అభ్యర్థిత్వంపై న్యాయపోరాటం

ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న నవీన్‌యాదవ్ తదితరులు

హైదరాబాద్, నవంబర్ 13,ప్రభా తవార్త: జూబ్లీహిల్స్, నియోజకవర్గంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్ల లో జరిగిన అవకతవకలపై న్యాయపోరాటం చేస్తామని జూబ్లీహిల్స్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్‌యాదవ్ ఆరోపించారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాన పార్టీల నుంచి పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటిగోపీనాథ్ అఫిడవిట్‌లో కుటుంబ వివరాలు సరిగ్గా పొందుపరచలేదని,అలాగే కాంగ్రెస్ అభ్యర్థి అజారుద్దీన్ తమ అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇచ్చారని దీనిపై ఆర్‌వోకు ఫిర్యాదు చేసినా సరైన రీతిలో స్పందించడం లేదన్నారు. దీంతో ఇప్పటికే కేంద్ర ఎన్నికల కమిషన్‌కు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశామన్నారు. అలాగే మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతోపాటు హైకోర్టులో సైతం కేసు వేసి న్యాయపోరాటం చేస్తామని పేర్కొన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ విజయం ఖాయం : కోట నీలిమ

పద్మారావునగర్‌లో ప్రచారం చేస్తున్న డాక్టర్ కోట నీలిమ

సికింద్రాబాద్, నవంబర్ 13 ప్రభాతవార్తః బస్తీలా లోపేట్ డివిజన్‌లోని పద్మారా వునగర్ లోని పలు కాలనీలలో సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మల్యే అభ్యర్థి కోట నీలిమ ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం జరిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఖచ్చితంగా అమలు చేసే గ్యారెం టీలను ఇస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే బడుగు బలహీన వార్గల జీవితాల్లో పెను మార్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిరం జీవి, నాగేష్ సాయి, రామకృష్ణ పాల్గొన్నారు.

దీపావళి స్నేహ మిలన్ కార్యక్రమం

దీపావళి స్నేహ మిలన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దానం నాగేందర్, వ్యాపారి వేత్త,సీనియర్ బిఆర్ఎస్ నాయకులు రాజేష్ కుమార్ అగర్వాల్

చార్మినార్, నవంబరు 13 ప్రభాతవార్త : దీపావళీ సందర్భంగా వ్యాపారి వేత్త, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు రాజేష్ కుమార్ అగర్వాల్ ఆధ్వ ర్యంలో సోమవారం సూరజ్ లేజెండ్‌లో దీపావళీ స్నేహ మిలన్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను వ్యాపారులు శాలువ కప్పి సన్మానించారు. వ్యాపారులు రాజేష్ కుమార్ అగర్వాల్,సురేందర్ అగర్వాల్,ముకుంద్ లాల్ అగర్వాల్,డాక్టర్,అజయ్ కుమార్ అగర్వాల్,కైలాస్ అగర్వాల్,నావల్ బన్సల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

కమిషన్ అంటే కాలయాపనే

మాదిగ జెఎసి వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి

సైఫాబాద్, నవంబర్ 13 ప్రభాతవార్త : రాష్ట్రంలో మంద కృష్ణ నేతృత్వంలో నిర్వహించిన మాదిగల విశ్వరూపం మహాసభకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ హాజరై ఎస్సీ వర్గీకరణపై ఒక ఉన్నతస్థాయి కమిటీ వేస్తామని ప్రకటన చేయడం మాదిగలను మరోసారి మోసం చేయడమే అని తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, మాదిగ జెఎసి వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. కమిషన్ వేయడం అంటే కాలయాపన చేయడమే అని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ ఉద్యమం విరామం లేకుండా దేశంలో చేస్తున్న ఏకైక ఉద్యమం అని తెలిపారు. మాదిగలు న్యాయమైన డిమాండ్ అయిన ఎస్సీ వర్గీకరణను చేసి తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని అవిశ్రాంతంగా ఉద్యమం చేస్తున్న సంగతి భారతదేశ పాలకులకు తెలుసని, అలాంటి ఉద్యమం గుర్తించి రాష్ట్రానికి వచ్చిన ప్రధాని నరేంద్ర మోడి కమిషన్ల పేరుతో కలయాపన చేయవద్దని, మాదిగలకు ఇంతకుముందే బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చిన సంగతి మరిచిపోయి ఇప్పుడు మళ్లీ మొదటికి వచ్చి ఎస్సీ వర్గీకరణపై కమిషన్ ఇస్తామని ప్రకటించడం మాదిగలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోవాలని భావిస్తున్నట్లు స్పష్టం అవుతుందన్నారు. 1997లో జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్, 2007లో ఉషా మెహ్రా కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వం వేసిందని తెలిపారు. ఆ రెండు కమిషన్లు దేశంలోని మాదిగలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని, వారికి వెంటనే ఎస్సీ వర్గీకరణ చేసి న్యాయం చేయాలని నివేదించారని గుర్తుచేశారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో ఏ కులాలను ఏ విధంగా ఓటు బ్యాంకుగా మలుచుకోవాలో బాగా తెలిసిన వ్యక్తి అని, కానీ ఈ వర్గాలకు ఏ మాత్రం న్యాయం చేయని ఏకైక ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అని అన్నారు.

నేటి నుంచి మరకత లక్ష్మీ గణపతి ఆలయంలో కార్తీకమాస ఉత్సవాలు

అల్వాల్, నవంబరు 13 ప్రభాతవార్త: అల్వాల్ కానాజీగుడాలోని మరకత లక్ష్మీ గణపతి ఆలయంలో నేటి నుంచి కార్తీక మాస ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలకు సంబంధించిన వివరాలను ఆలయ వ్యవస్థాపకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి వివరించారు. ఈ నెల 14 మంగళవారం నుంచి నెల రోజులు పాటు కార్తీకమాస ఉత్సవాలు సాగుతాయని తెలిపారు. ప్రతి సోమవారం మహా స్పటిక శివ లింగానికి భక్తులచే సహస్ర లింగార్చన, రుద్ర హోమము ఉంటాయన్నారు. నవగ్రహ దోషాలు నివారణ, విద్య, వివాహ, కీర్తి, ఐశ్వర్య, సౌభాగ్య, ఆయురారోగ్య, మనశ్శాంతి కొరకు ప్రత్యేక పూజలు ఉంటాయని తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం ప్రతి భక్తుడు 121 రూపాయలు విరాళం అందించవచ్చని పేర్కొన్నారు. కార్తీక మాస ఉత్సవాలులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలి కోరారు.

స్మశాన వాటికల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి : అడ్వకేట్ వినోద్

మారేడ్‌పల్లి హిందూ స్మశాన వాటికలో బర్నింగ్ ఫ్లాట్ ఫ్లారాలను నిల్మించిన దాతలు వినోద్.శ్రీనివాస్

అడ్డగుట్ట, నవంబర్ 13 ప్రభాతవార్త: స్మశాన వాటికల అభివృద్ధికి దాతలు ముందకు రావాలని సీనియర్ అడ్వకేట్ వినోద్, ప్రముఖ వ్యాపార వేత్త శ్రీనివాస్ రావ్‌లు తెలిపారు. తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 5 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన నిర్మించిన బర్నింగ్ కర్మషెడ్డును వారి కుటుంబ సభ్యులు ప్రారంభించారు. కర్మషెడ్డును నిర్మించేందుకు సహకరించిన దాతలను హిందూ స్మశాన వాటిక వెల్ఫేర్ అసోసియేషన్ కేరటేకర్ సదానంద్, అధ్యక్షులు వెంకటస్వామి, ప్రతినిధులు జి.మల్లేశ్, వెంకటేశ్, లక్ష్మణ్, ఉమా శంకర్, హంసరాజ్, మురళీలు పాల్గొని దాతలకు అభినందనలు తెలియజేశారు.

అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పది : జంపనప్రతాప్

బోయిన్‌పల్లిలో అన్నదానం చేస్తున్న జంపనప్రతాప్

కంటోన్మెంట్, నవంబర్ 13 ప్రభాతవార్త: అన్నిదా నాల్లో కన్న అన్నదానం గొప్పదని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. అమావాస్యను పురస్కరించుకొని సోమవారం 1వ వార్డు బాపూజీ నగర్ నల్లపోచమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రేమ్ ముదిరాజ్, దుర్గయ్య,రామారావు, అజిత్ కళ్యాణ్, నర్సింహ్మ, మారుతీ గౌడ్, జహింగీర్ తదితరులు పాల్గొన్నారు.

బహదూర్‌పుర నియోజకవర్గం నుంచి 12 మంది అభ్యర్థులు పోటీ

చార్మినార్, నవంబరు 13 ప్రభాతవార్త : బహదూర్‌పుర నియోజకవర్గం నుంచి 12 అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేయనున్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ధశరథ్ సింగ్ రాథోడ్ తెలిపారు.

నార్సింగిలో కన్నుల పండువగా 'సదర్' ఉత్సవాలు

నార్సింగిలో సదర్ ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్ తదితరులు

నార్సింగి, నవంబర్ 13 ప్రభాతవార్త : గండిపేట్ మండలంలోని నార్సింగిలో యాదవులు చేపట్టిన "సదర్" ఉత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. స్థానిక దున్న పోతులతో పాటు హర్యానకు చెందిన భారీ దున్నపోతులను తీసుకు వచ్చిన యాదవులు వాటిని అందంగా అలంకరించి వాటితో డప్పుల దర్పుకు అనుగుణంగా ఆడుతూ, పాడుతూ నృత్యాలు చేయించారు. దున్నపోతు రెండు కాళ్లను ఎదపై పెట్టుకొని యాదవ సోదరులు చేసిన పలు సాహసోపేతమైన నృత్యాలు ఆహుతులను అబ్బురపరిచాయి. వ్యవసాయం, పశు సంపద అంతరించి పోతున్న తరుణంలో సైతం దున్నపోతులను అందంగా అలంకరించి, పుర వీధులలో భారీ ఊరేగింపుతో నిర్వహించిన సదర్ ఉత్సవాలు చిన్నా, పెద్దలందరిని అలరించాయి. యాదవ సోదరులు తమ దున్నపోతులను అందంగా తయారు చేయడంతో పాటు వినూత్న రీతిలో వాటితో నృత్యాలు చేయించి శభాష్ అనిపించు కున్నారు. నార్సింగితో పాటు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన ప్రజలు వందలాదిగా తరలి వచ్చి సదర్ ఉత్సవాలను తిలకించారు. నార్సింగి మున్సిపల్ వైస్ ఛైర్మన్ గొర్ల వేడుకల్లో రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తలారి మల్లేష్ ముదిరాజ్, గండిపేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా, సీనియర్ నేత పట్లోళ్ల చంద్రశే ఖర్‌రెడ్డి, బండ్లగూడ జాగీర్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, టీఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, గండిపేట్ మండలానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు గొల్ల నాగేష్ యాదవ్, మేకల ప్రవీణ్ యాదవ్, ప్రశాంత్ యాదవ్, పొన్న రమేష్, పత్తి శ్రీకాంత్, రాజేష్, రాజుల తోపాటు పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ఈ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరుగకుండా నార్సింగి ఇన్‌స్పెక్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

బిఆర్ఎస్ విధి విధానాలు, సంక్షేమ కార్యక్రమాలు నచ్చడం వల్లే పలువురి చేరికలు

ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు

కృష్ణారావు సమక్షంలో పార్టీలో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

కూకట్‌పల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు, సంక్షేమ కార్యక్రమాలు నచ్చడం వల్లే పలువురు తమ పార్టీవైపు మొగ్గుచూపుతున్నారని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. సోమవారం కెపిహెచ్‌బికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు బైరెడ్డి రాధికరెడ్డి మాధవరం కృష్ణారావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆమెతో పాటు మరో 50మంది కాంగ్రెస్ కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా కానీ పనులు నేడు ముఖ్యమంత్రి కెసిఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావులు చేసి చూపించారని, ఇటువంటి అభివృద్ధి కొనసాగాలంటే మళ్ళీ తిరిగి ముఖ్యమంత్రి కెసిఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావులు గెలుపొందాలనే ఉద్దేశ్యంతో బిఆర్ఎస్‌లో చేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పోరేటర్ బాబురావు, కెపిహెచ్‌బి నాయకురాలు జ్యోతిరావు తదితరులు పాల్గొన్నారు.

లోక్‌సత్తా పార్టీ నాయకుల చేరిక.. అల్లాపూర్ లోక్‌సత్తా పార్టీకి చెందిన షేక్ వాసిం, షేక్ అజీజ్‌తో పాటు 35మంది ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎల్లప్పుడు మైనార్టీ సంక్షేమం కొరకు పాటుపడతారని, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ఒకపక్క అభివృద్ధి మరొకపక్క సంక్షేమం మరోపక్క మతసామ రస్యాన్ని పాటిస్తూ అందరూ అన్నదమ్ములవలే కలిసి ఉండేటల్లు శాంతిభద్రతలు కల్పిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నామని తెలిపారు.

యువత చూపు బిఆర్ఎస్ పార్టీ వైపు

శేరిలింగంపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ

బిఆర్ఎస్ నాయకులతో కలిసి అరెకపూడి గాంధీ ఇంటింటి ప్రచారం

గోపన్‌పల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న అరెకపూడి గాంధీ, సాయిబాబా

సైబరాబాద్ ప్రతినిధి, నవంబరు 13 ప్రభాతవార్త : తెలంగాణ యువత నేడు బిఆర్ఎస్ వైపు చూస్తుందని, రాబోయే తరాల బంగారు భవిష్యత్తు బిఆర్ఎస్‌తోనే సాధ్యమని తెలంగాణ ప్రజలు, యువత భావిస్తున్నారని శేరిలింగంపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్న అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులవుతున్న ఎంతోమంది యువత నేడు బిఆర్ఎస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లి, తాండా, ఎన్‌టిఆర్ నగర్, తాజ్‌నగర్ కాలనీల్లో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరెకపూడి గాంధీకి స్థానిక మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అంతకుముందు ఎన్‌టిఆర్‌నగర్‌లోని నల్లపోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అరెకపూడి గాంధీ మాట్లాడుతూ ఐటి కారిడార్‌కు ఆనుకొని ఉన్న గోపన్‌పల్లి ప్రాంతం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు నగరంతో సంబంధం లేకుండా, ఎటువంటి అభివ ృద్ధి జరుగకుండా ఉండేదన్నారు. కానీ తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, ఐటి శాఖ మంత్రి కెటిఆర్‌ల సహకారంతో ప్రత్యేక నిధులతో గోపన్‌పల్లి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి పథం దిశగా తీసుకువెళ్లినట్లు తెలిపారు. ముఖ్యంగా ఎన్‌టిఆర్‌నగర్, తాజ్‌నగర్ ప్రాంతాల్లో కనీస మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండే వారని, నేడు ఈ బస్తీల్లో పూర్తి మౌలిక వసతులను కల్పించడం జరిగిందన్నారు. గోపన్‌పల్లి ప్రాంతానికి సరైన రహదారి సౌకర్యం సైతం గతంలో లేకపోగా, కోట్లాది రూపాయల నిధులతో రహదారులను అభివ ృద్ధి చేసి, ప్రజా రవాణాను మెరుగుపర్చిన విషయాన్ని గుర్తు చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మరోసారి విజయం సాధించి నియోజకవర్గం గడ్డపై గులాభి జెండాను ఏగురవేసేందుకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారన్నారు. గత తొమ్మిదేళ్ల కాలంలో జరిగిన అభివ ృద్ధిని గమనించి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటువేసి తనను మరోసారి గెలిపించాలని కోరారు. అనంతరం మియాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలకు చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీల యువత స్థానిక బిఆర్ఎస్ నాయకుడు అన్వర్ షరీఫ్ ఆధ్వర్యంలో మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై పార్టీలో చేరిన యువకులను బిఆర్ఎస్ కండువాలతో ఆహ్వానించారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ నేడు తెలంగాణ రాష్ట్రంలోని యువత కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, తమ ఉజ్వల భవిష్యత్తు కోసం మరోసారి కెసిఆర్‌ను ముఖ్యమంత్రిని చేసేందుకు ముందుకు వస్తున్నారన్నారు. ముఖ్యంగా గత తొమ్మిదిన్నరేళ్ల కాలంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివ ృద్ధి కోసం 9వేల కోట్ల రూపాయల నిధులతో అభివ ృద్ధి పనులు చేపట్టామని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలను, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో జరిగిన అభివ ృద్ధిని చూసి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటువేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ మరోసారి విజయం సాధించి హ్యాట్రిక్ నమోదు చేయడం ఖాయమని, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కానుకగా అందించేందుకు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్ ముదిరాజ్, రాజు నాయక్, చెన్నంరాజు, సత్యనారాయణ, అనీల్, విజయ్‌భాస్కర్ రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రాగం జంగయ్యయాదవ్, నరేష్,సతీష్ ముదిరాజ్, అంజమ్మ, రాజు ముదిరాజ్, జగదీష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరి నామినేషన్లు తిరస్కరణ

ధర్నాచౌక్, నవంబర్ 13, ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గంలో నామినేషన్ దాఖలు చేసిన వారిలో ఇద్దరి నామినేషన్లు తిరస్కరించబడ్డాయని ఆర్ఓ లక్ష్మీ నారాయణ తెలిపారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఈనెల 3 నుండి 10 వరకు జరిగిన నామినేషన్లలో ముషీరాబాద్ నియోజకవర్గం నుండి 35 మంది నామినేషన్‌లు దాఖలు చేశారని, ఆ నామినేషన్ల ఉపసంహరణ, పరిశీలనలో భాగంగా ఇద్దరి నామినేషన్లు తిరస్కరించామని అన్నారు. బీజేపీ నుండి నామినేషన్ వేసిన స్నేహారెడ్డి ఏ, బి ఫారం దాఖలు చేయకపోవటం వల్ల ఆమె నామినేషన్ తిరస్కరించబడిందని, అదే విధంగా ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేసిన తగరం అనిల్‌కుమార్ ప్రపోజర్స్ 13 మందివి సబ్‌మిట్ చేయగా అందులో నలుగురి అడ్రస్‌లు ముషీరాబాద్‌కు చెందిన వారు కాకపోవటంతో ఆయన నామినేషన్ తిరస్కరించినట్లు ఆర్ఓ తెలిపారు. ప్రపోజర్స్ మినిమం పది మంది ఉండాల్సి ఉండగా అనిల్ కుమార్‌కు సంబంధించి 9 మంది ప్రపోజర్స్ మాత్రమే ఉండటం వల్ల నామినేషన్ తిరస్కరించవలసి వచ్చిందని ఆయన వివరించారు.

గోవులకు గడ్డి వేసిన భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త

అబ్దుల్‌గంజ్, నవంబర్ 13 ప్రభాతవార్త: కుల, మతాలకు అతీత కంగా గోవులను రక్షించాల్సిన అవసరం, భాద్యత ప్రతి ఒకరిపై ఉందని తెలంగాణ భజరంగ్ సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావు గుప్త అన్నారు. అధిక మాస శ్రావణ అమావాస్య ను పురస్కరించుకుని బుధవారం మహాత్మగాంధీ బస్‌స్టేషన్‌లో ఉన్న గోశాలలో గోవులకు పూజలు చేసి గడ్డివేశారు.ఈకార్ య్రకమంలో రంజనీశ్రీరామోజ్, సూర్యశుక్లా,వినిత్‌యాదవ్, వినయ్ తివారి,సునీల్ అగర్వాల్, సునీల్‌తివారి,దిలిప్ తివారి,రామేశ్వర్ తివారి తదితరులు పాల్గొన్నారు.

దీపాలు వెలిగిస్తుండగా.. చీరకు నిప్పంటుకొని భార్యాభర్తలు మృతి

మల్కాజిగిరి, నవంబరు 13 ప్రభా తవార్త: ప్రమాదవశాత్తు చీరకు నిప్పు అంటుకొని భార్యాభర్తలు మృతి చెందిన సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి, మల్కాజిగిరి ప్రేమ్ విజ యనగర్ కాలనీ వెంకటేశ్వర అపార్ట్మెం ట్లో రైల్వే రిటైర్డ్ ఉద్యోగి రాఘవరావు (82) అతని సతీమణి రాఘవమ్మ (79) నివాసం ఉంటున్నారు. ఆదివారం ఆది వారం దీపావళి దీపావళి పండుగ కావడంతో ఏడు గంటల సమయంలో సుమారు 7 గంటల సమయంలో సమయంలో దీపాలు వెలిగిస్తున్న సమయంలో చీర అంటుకుని కాలిన గాయాలతో భర్త వద్దకు వెళ్లడంతో రాఘవరావుకు మంటలు అంటుకొని తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. రాఘవమ

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వల్లా రాజేశ్వర్‌రెడ్డి

బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న యువకులు

చేర్యాల, నవంబర్ 13, ప్రభాతవార్త : సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువకులు బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకుంటున్నారని ఆ పార్టీ ఆభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం చేర్యాలమండలం కొత్తదొమ్మాట గ్రామం నుండి వివిధ పార్టీలకు చెందిన 30 మంది యువకులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువాలు కప్పుకున్నారు. అనంతరం పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్క కార్యకర్తని కంటికి రెప్పలా చూసుకుంటామని, బీజేపి, కాంగ్రేస్ పార్టీలను ఎవరు నమ్మెద్దని అన్నారు. పార్టీలో కొలిపాక వెంకటేశ్, తిరుపతి, అంజయ్య, కొలిపాక వెంకటేష్, కొలిపాక ఆంజనేయులు, బసవరాజుల కర్ణాకర్, కొమ్మరాజుల బాబు, కనకయ్య చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ భిక్షపతి, ఉపసర్పంచ్ బాబు, బీఆర్ఎస్ యూత్ మండల ప్రధాన కార్యదర్శి తాండ్ర సాగర్ పాల్గొన్నారు.

బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరిక

డిఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ కార్యకర్తలు

టేక్మాల్, నవంబరు 13, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎల్లుపేట గ్రామానికి చెందిన 16 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు సిడబ్లుసి శాశ్వత సభ్యులు, మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహా(డిఆర్) సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరినవారిలో ఎల్లుపేట నరేందర్‌రెడ్డి, వెంకట్ గౌడ్, యూసుఫ్, కర్రె రమేష్, కర్రె పోచయ్య, క్రిష్ణ, ఎర్ర పౌలు, యాదయ్య, మల్లయ్య, బాలయ్య, రాజు, అశోక్, సామెల్ తదితరులున్నారు.

మురళీయాదవ్ సమక్షంలో బిజెపిలో పలువురు చేరిక

మురళీయాదవ్ సమక్షంలో బిజెపిలో చేరిన నాయకులు తదితరులు

నర్సాపూర్, నవంబర్ 13, ప్రభాతవార్త: బిజెపి నర్సాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీయాదవ్ సమక్షంలో సోమవారం పలువురు నాయకులు, కార్యకర్తలు బిజెపిలో చేరారు. ఈ మేరకు జగ్గంపేట టిఆర్ఎస్ నాయకులతో పాటు తీన్మార్ మల్లన్న ముఖ్య అనుచరుడు బిజెపిలో చేరారు. మురళీయాదవ్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు

కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న యువకులు

బెజ్జంకి, నవంబర్ 13, ప్రభాతవార్త : మండల పరిధిలోని రేగులపల్లి గ్రామంలోని పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరగా నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ యువకులకు కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఒగ్గు దామోదర్, శానగొండ శ్రావణ్, శ్రీనివాస్‌గౌడ్, రవి, వెంకటేశ్వరరావు, శ్రీకాంత్, ప్రవీణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కారు దిగి కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఇన్‌చార్జి సర్పంచి

కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న ఇన్‌చార్జి సర్పంచి ఉమారాణి శ్రీకాంత్

కొల్చారం, నవంబర్ 13 ప్రభాతవార్త: మండలంలో బీఆర్ఎస్ పార్టీకి షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. కొల్చారం జెడ్పీటీసీ స్వగ్రామంలో సర్పంచి కారు దిగి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి, సుహాసినిరెడ్డి సమక్షంలో వరిగుంతం ఇంచార్జి సర్పంచి ఉమారాణి శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఆవుల రాజిరెడ్డి, సుహాసినిరెడ్డి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే గ్రామంలో మరికొంత మంది బీఆర్ఎస్ ముఖ్య నేతల చూపు కాంగ్రెస్ వైపు ఉందని విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనా మొన్న రాంపూర్ సర్పంచి రాంరెడ్డి, పోతిరెడ్డి సర్పంచి సువర్ణ రమేష్, పోతిరెడ్డి శేఖర్‌రెడ్డిలు, మాజీ ఎంపీటీసీ రూప్లా నాయక్ ఇలా వరుస కట్టి నేతలంతా కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఒకంత బీఆర్ఎస్ పార్టీ నేతల్లో కౌంట్‌డౌన్ మొదలైందని చెప్పవచ్చు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుహాసినిరెడ్డి, వరిగుంతం మాజీ సర్పంచి విజయ్‌గౌడ్, శేఖర్‌రెడ్డి, రూప్లా నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

వాహనాల తనిఖీ

చిన్నశంకరంపేట, నవంబర్ 12,ప్రభాతవార్త: ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తున్న తరుణంలో పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు. సోమవారం చిన్నశంకరంపేట శివారులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీచేసి పంపిస్తున్నారు. అనుమానం వచ్చిన వ్యక్తుల వివరాలను సేకరిస్తున్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ నారాయణ కోరారు.

చిన్నశంకరంపేటలో వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

హరీష్‌రావుకు సంపూర్ణ మద్దతు అంటూ ఏకగ్రీవ తీర్మానాల అందజేత

సిద్దిపేట రూరల్/చిన్నకోడూరు, నవంబర్ 13, ప్రభాతవార్త : త్వరలో జరిగే శాసనసభ ఎన్నికల్లో మంత్రి హరీష్‌రావుకే తమ సంపూర్ణ మద్దతు అందిస్తామని సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మేదరి సంఘం, విశ్వ బ్రాహ్మణ పోచమ్మ సంఘం ప్రతినిధులు ఏకగ్రీవ తీర్మానం చేసి సోమవారం సిద్దిపేట బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డికి అందజేశారు.

టి.ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు

మంత్రి హరీష్‌రావుకు తమ సంపూర్ణ మద్దతు అందజేస్తామని టి.ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ మాదిగ, జిల్లా ఇన్‌చార్జి దండోరా శివరాజ్‌లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు వెల్లడించారు. టి.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ, జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న, రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ ఆదేశాల మేరకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

హరీష్‌రావుకే తమ మద్దతు అంటూ ఏకగ్రీవ తీర్మానం అందిస్తున్న దృశ్యం

చిన్నకోడూరులో...

హరీష్‌రావు వెంటే మేమంతా ఉంటామని చిన్నకోడూరుకు చెందిన ఈవెంట్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ మేరకు సోమవారం సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ ఏకగ్రీవ తీర్మాణం చేసి ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్, కీసర పాపయ్య, కాముని ఉమేష్‌చంద్ర, సదానందంగౌడ్, కనకరాజు, కుంటయ్య, శ్రీనివాస్, కొండం రవీందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేగొండ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన ప్రజలు

బిఆర్ఎస్‌లో చేరిన యువత

హుస్నాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త : మండల పరిధిలోని రేగొండ గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన యువత బిఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ తనయుడు వొడితల ఇంద్రనీల్ సమక్షంలో కండువా కప్పుకున్నారు. అన్నిరంగాల్లో అభివృద్ధిని సాధించిన ఘనత కెసిఆర్ దేనని వారు కితాబునిచ్చారు. ఈ సందర్భంగా వంద మంది బిఆర్ఎస్‌లో చేరారు.

అక్కన్నపేట మండలంలో గిరిజనులు ....

బిఆర్ఎస్ పార్టీలో చేరిన గిరిజనులు

మండలంలోని వివిధతండాలకు చెందిన గిరిజనులు హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ సమక్షంలో కండువాలు కప్పుకుని బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గిరిజనుల అభ్యున్నతికి అభివృద్ధికి చేయూతనిలుస్తూ ప్రతీ తండను గ్రామపంచాయితీ తీర్చిదిద్దిని ఘనత కెసిఆర్‌కు దక్కుతుందని కొనియాడారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు గుగులోతు రాజ లింగంనాయక్, భూక్య చందర్‌నాయక్, గుగులోతు గోవిందనాయక్, గుగులోతు హేమనాయక్, భూక్య సుమన్‌నాయక్ 70మంది గిరిజనులు పాల్గొన్నారు.

సి-విజిల్ యాప్, 1950 టోల్ ఫ్రీలు సద్వినియోగం చేసుకోండి

-జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజయ్‌కుమార్

ప్రజలకు సి విజిల్ యాప్‌పై అవగాహన కల్పిస్తున్న సంజయ్‌కుమార్

పాపన్నపేట, నవంబరు 13, ప్రభాతవార్త: ఎన్నికల అధికారులు కల్పించిన సౌకర్యాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజయ్ కుమార్ సూచించారు. సోమవారం మండలంలోని లక్ష్మీ నగర్, నార్సింగ్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల పోలింగ్ కేంద్రాలను సంజయ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ మాట్లాడుతూ సి-విజిల్‌తో కలిగే ప్రయోజ నాలను వివరిస్తూ ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు పాల్పడుతున్నా ఈ ఆప్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదు చేసిన వ్యక్తుల పేర్లు గోప్యంగా ఉంచడం జరుగు తుందన్నారు. సి విజిల్ యాప్‌తో అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చని, అందుకు ప్రజలు యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సి విజిల్‌ను ప్లే స్టోర్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. 1950 టోల్ ఫ్రీ నంబరును సైతం ప్రజలు వినియోగించు కోవాలన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని ఓటర్లను సూచించారు. గ్రామాల్లో ప్రత్యేక నిఘా కోసం ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి టీంలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

కొండపాక, నవంబర్ 3, ప్రభాతవార్త

కొండపాక గ్రామానికి చెందిన నల్ల రామయ్య సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు, గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్ స్థానిక నాయకుల ద్వారా మృతుని కుటుంబానికి రూ॥ 10 వేల ఆర్థిక సహాయం అందించారు. నిరుపేద మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించినందుకు ఆయనకు రుణపడి ఉంటామని మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు.

ఘనంగా అమ్మవార్ల చీర నేత శోభ యాత్ర

కొండపాక, నవంబర్ 13 ప్రభాతవార్త : దుద్దెడ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ముత్యాల పోచమ్మ, దూసకుంట నల్ల పోచమ్మలకు మార్కండేయ పద్మశాలి సమాజం దీపావళి పండుగ సందర్భంగా బోనాలు సమర్పించారు. అంతకుముందు అమ్మవార్లకు రథంపై చీర నేపే కార్యక్రమం నిర్వహించారు. రథం గ్రామంలోని ప్రధాన వీదుల గుండా శోభ యాత్ర నిర్వహించగా భక్తులు అమ్మవార్లకు ఓడి బియ్యం సమర్పించారు. కార్యక్రమంలో ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూంకుంటా నర్సా రెడ్డి, సర్పంచ్ అరెపల్లి మహదేవ్, ఎంపిటిసి గురజాడ బాలాజీ, గడిపల్లి భాస్కర్, ఉప సర్పంచ్ గుండెల్లి అంజనేయులు, అనంతుల నరేందర్, ర్యాగల దుర్గయ్య, మంచాల చిన్న శ్రీనివాస్, తదితరులు శోభ యాత్రలో పాల్గొని మొక్కుకున్నారు. కార్యక్రమంలో అ సంఘం అధ్యక్షుడు బొజ్జ మహదేవ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సలహాదారుడు వడ్లకొండ శ్రీనివాస్, వడ్లకొండ మల్లేశం, బొజ్జ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

దుద్దెడలో అమ్మవార్లకు చీరను నేస్తున్న దృశ్యం

కొనుగోలు కేంద్రంలో రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్

కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్

హుస్నాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త : హుస్నాబాద్ నియోజకవర్గం లోని అక్కన్నపేట మండలం జనగాం, చౌటపల్లి, పెద్దతండాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం జిల్లా ప్రాజెక్టు మేనేజరు విద్యాసాగర్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో ఉన్న రికార్డులు తనిఖీ చేయడంతోపాటు రైతులను కొనుగోళ్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం శ్రీనివాస్,డిఎంజి ప్రసాద్,వివోఎలు అనిత,కౌసల్య,రేణుక,రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

బిజెపిలో చేరిన బిఆర్ఎస్ కార్యకర్తలు

బిజెపిలో చేరిన వారితో సురేష్‌గౌడ్, రమేష్‌యాదవ్

ములుగు, నవంబర్ 13 (ప్రభాతవార్త): ములుగు మండలం కొత్తూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బిజెపి జిల్లా నాయకుడు చెట్టి సురేష్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు రమేష్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా బిజెపిలో చేరిన మున్నూరు స్వదేశ్, పిట్ల యాదగిరి, గూడెపు యాదయ్య,చింత లచ్చయ్య, జనార్థన్, బొడ్డు భూపాల్, లంబాడి చంద్రయ్య, డప్పు శివలకు సురేష్‌గౌడ్, రమేష్‌యాదవ్‌లు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్‌గౌడ్, అచ్చాయిపల్లి మాజీ సర్పంచ్ ఈశ్వర్‌సింగ్, భాస్కర్ పాల్గొన్నారు.

సిఎం కెసిఆర్‌కు తీర్మాన పత్రాలు అందజేసిన జహంగీర్

తీర్మాన పత్రాలను సిఎం కెసిఆర్‌కు అందజేస్తున్న ఎఎంసి చైర్మన్ జహంగీర్

ములుగు, నవంబర్ 13 (ప్రభాతవార్త): కొండపోచమ్మ జలాశయంలో సర్వం కోల్పోయిన మామిడ్యాల గ్రామానికి చెందిన అన్ని కుల సంఘాల వారు కెసిఆర్‌కు మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేసి అట్టి పత్రాలను ఏఎంసి చైర్మన్ జహంగీర్‌కు అందజేశారు. సోమవారం తీర్మాన పత్రాలను జహంగీర్ సిఎం కెసిఆర్‌కు అందజేశారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు

చిన్నశంకరంపేట, నవంబర్ 12,ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు

ఆవినితి పాలన సాగిస్తున్న బిఆర్ఎస్‌ను తరిమికొట్టాలని మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. సోమవారం మండల పరిధి జంగరాయి ఉప సర్పంచి,బిఆర్ఎస్ నాయకుడు లక్ష్మీపతి కాంగ్రెస్‌లో చేరగా ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం స్థానిక విలేఖరుల సమావేశంలో రోహిత్‌రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఎంతైన ఉందని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. అలాగే జంగరాయి గ్రామ యువత, తండాలలోని యువత రోహిత్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపాల్‌రెడ్డి, శ్రీమన్నారాయణరెడ్డి, మేడి గణేష్ బోయిని అరుణ,రంగారావు, గంగా నరేందర్, కోడూరి రమేష్‌గౌడ్, దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, యువ నాయకులు రెడ్డి ప్రదీప్,తోట వెంకట్,సుధాకర్, మేడి మురళి, కోడూరి రంజిత్, ఎర్ర సురేష్, హెమ స్వామి, నేనావత్ పెంట్యానాయక్, సాయిబాబ,నర్సింలుగౌడ్ తదితరులున్నారు.

బగళాముఖి శక్తిపీఠంలో అమావాస్య మహా మంత్ర హవనం

శివ్వంపేట, నవంబర్ 13 ప్రభాతవార్త: మండల కేంద్రంలో అమ్మవారి ఉపాసకులు వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో బగళాముఖి ట్రస్టు సభ్యుల సహకారంతో, దాతల విరాళాలతో నూతనంగా నిర్మితమైన అత్యంత శక్తిపీఠాల్లో ఒకటైన శ్రీబగళాముఖి శక్తిపీఠంలో అమావాస్య పర్వదినం సందర్భంగా సోమవారం బగళాముఖి మహా మంత్ర హవనం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. బగళాముఖి ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు, అమ్మవారి ఉపాసకులు వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని పీత వర్ణ వస్త్రాలతో అలంకరించి అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అమ్మవారి హవన తిలకంతో పాటు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బగళాముఖి ట్రస్టు సభ్యులు, స్థానిక జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త కుటుంబ సభ్యులు అమావాస్య సందర్భంగా తమ స్వంత డబ్బులతో అన్నదాన వితరణ ఏర్పాటు చేయడం జరిగింది.

మాట్లాడుతున్న శాఖమూరి యాదగిరి

అన్ని రాజకీయ పార్టీలు దళితుల సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికల మెనిఫెస్టోలో చేర్చాలి

హోళియో దాసరి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి శాఖమూరి యాదగిరి

నర్సాపూర్, నవంబర్ 13, ప్రభాతవార్త: దళితుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని పేర్కొంటూ అన్ని రాజకీయ పార్టీలు మెనిఫెస్టోలో చేర్చాలని హోళియో దాసరి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి శాఖమూరి యాదగిరి, హోళియో దాసరి హక్కుల పోరాట సమితి నేతలుడిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు దళితులపై దాడులు పెరుగుతున్నాయన్నారు. టిఎస్‌పిఎస్‌సి చైర్మన్, బోర్డు సభ్యులను, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులను నియమించాలని, అట్రాసిటీ చట్టం, ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టంతోపాటు ఎస్సీ రిజర్వేషన్‌లు అమలు చేయాలన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఈ శీతకాల పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశ పెట్టి ఏబిసిడి వర్గీకరణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాఖమూరి జగన్,. శాఖమూరి వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయుటిఎస్ నూతన కార్యవర్గం ఏర్పాటు

ఎస్టీయుటిఎస్ నూతన కార్యవర్గం

నిజాంపేట, నవంబర్ 13, ప్రభాతవార్త : మండలకేంద్రంలో సోమవారం ఎస్టియుటిఎస్ కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రణీద్‌కుమార్, రాజగోపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మేరకు కమిటీ ఎలక్షన్ పరిశీలకులుగా రవీందర్‌గౌడ్, ఇందర్‌సేనాచారి వ్యవహరించారు. నూతన కమిటీలో భాగంగా అధ్యక్షులుగా ఎన్.నవీన్ రత్నాకర్, ప్రధాన కార్యదర్శిగా బి.శ్రీకాంత్, కోశాధికారిగా గుడ్ల శ్రీకాంత్, మండల బాధ్యులు ఎన్నుకోబడ్డారు. మండల స్థాయి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా జిల్లా స్థాయి కౌన్సిలర్లుగా ప్రతిపాదించిన వారిలో జి.ప్రభాకర్, డి. మోహన్, కే.వై. శ్రీధర్‌రావు మరియు సిహెచ్ శ్రీనివాసనఉన్నారు.

గీతంలో పీహెచ్‌డీకి ప్రవేశాలు

పటాన్‌చెరు, నవంబర్ 12, ప్రభాతవార్త: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 2023-24 విద్యా సంవత్సరానికిగాను పిహెచ్‌డీ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు గీత విశ్వవిద్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. గీతం హైదరబాద్, విశాఖపట్టణం, బెంగళూరులలోని ఇంజనీరింగ్, సెన్సెస్ ఫార్మసీ, మెనేజ్‌మేంట్ హ్యుమానీటీస్, న్యాయశాస్త్రం, పబ్లిక్ పాలసీలతో పిహెచ్‌డి చేయాలని ఔత్సాహికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. కోర్సులో చేరిన పరిశోధక విద్యార్థులకు అత్యాధునిక పరిశోధనా సౌకర్యాలు, నెలవారి రూ.40వేల మూర్తి ఎక్సలెన్స్ ఫెలోపిస్, పత్ర సమర్పణ, వివిధ సదస్సులలో పాల్గోనడానికి వీలు కల్పించడంతో పాటు ఇంటర్నిప్, టీచింగ్ అసిస్టెంటిషిప్ ద్వారుదివేటప్పుడే సంపాదించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆయా కోర్సులకు దరఖాస్తులు చేయాలనుకునే వారికి సంబంధిత డొమెన్‌లో కనీసం 75 శాతం నాలుగేళ్ల డిగ్రీని కలిగి ఉండాలని, లేదా సంబంధిత డొమెన్‌లో మాస్టర్స్, మూడేళ్ల డిగ్రీని 55 శాతంతో కలిగి ఉండాలని అన్నారు. దరఖాస్తులను ఈ నెల 20వ తేది లోగా సమర్పించాలని, అన్‌లైన్ పిహెచ్ ప్రవేశ పరిక్షను డిసెంబర్ 10న నిర్వహిస్తామని,తుదిఫలితాలను జనవరి 12,2024న వెల్లడిస్తామని తెలియ చేశారు. ఆసక్తిగల అభ్యర్థులు మరితం సమాచారం కోసం డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఈడియు పిహెచ్‌డి సందర్శించాలని లేదా పిహెచ్‌డిఎస్‌పిపిఓఆర్‌టి గీతం.ఈడీబి కు ఈ మెయిల్ చేయాలని సూచించారు.

ముగిసిన నామినేషన్ల పరిశీలన

వివరాలను ఆడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ శరత్

పటాన్‌చెరు, నవంబర్ 12,ప్రభాతవార్త: పటాన్‌చెరు నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నిక నామినేషన్ల పరిశీలన రిటర్నింగ్ అధికారి దేవుజ ఆధ్వర్యంలో సోమవారం ముగిసింది. మొత్తం 32 మంది అభ్యర్థులకుగాను 25 మంది అభ్యర్థుల పరిశీలనలో నిలిచారు.అందులో వివిధ పార్టీలకు చెందిన 25 మంది అభ్యర్థులకుగాను, 9 మంది స్వతంత్రులుగా బరిలో ఉన్నారు. సరైన వివరాలు పొందు పర్చడంలో తేడాలు ఉన్న ఎడుగురు అభ్యర్థుల నామినేషన్‌లను రిటర్నింగ్ అధికారి రిజెక్టు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శరత్ అధికారులతో వివరాలు ఆడిగి తెలుసుకున్నారు.

లకుడారం ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం మృతి

కొండపాక, నవంబర్ 13, ప్రభాతవార్త : లకుడారం ప్రాథమిక పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంగా పనిచేస్తున్న శ్రీనివాస్ సోమవారం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో హైదరాబాద్‌లోని ఓ హస్పిటల్‌లో చికిత్స పొందుతు మృతి చెందినట్లు సహచర ఉపాధ్యాయులు తెలిపారు. ఆయన మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు. ఆయన సేవలను గుర్తు చేసుకుని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, జె. వెంకటయ , రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

యువకుడు విద్యుత్ టవర్ ఎక్కి హల్‌చల్

కొల్చారం, నవంబర్ 13 ప్రభాతవార్త: అత్తింటివారు పోలీస్ స్టేషన్‌కు పట్టించారంటూ యువకుడు విద్యుత్ టవర్ ఎక్కి హల్‌చల్ చేసిన సంఘటన మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ముందు సోమవారం చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం పోతిరెడ్డిపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని గిరిజన తండాకు చెందిన లంబాడి దేవిసింగ్ పనిపాట లేకుండా తిరుగుతూ మద్యానికి బానిసై భార్య శిరీషను తరచూ కొట్టేవాడని తెలిపారు. ఆదివారం మద్యం సేవించిన దేవిసింగ్ అదే మత్తులో భార్య చితకొట్టినట్లు, అడ్డు వచ్చిన అత్తను సైతం కొట్టడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. సోమవారం స్టేషన్‌కు పిలిపించిన పోలీసులు మందలించారు. దీంతో తనదేమి తప్పు లేదంటూ పోలీస్ స్టేషన్ బయటకు వచ్చిన దేవిసింగ్ రోడ్డుకు ఆవల ఉన్న కరెంట్ టవర్ ఎక్కాడు, తనకు న్యాయం జరిగే వరకు టవర్ దిగేదిలేదంటూ, దూకి చస్తానంటూ బెదిరించాడు. పోలీసులు న్యాయం చేసానతమని చెప్పినా దిగకపోవడంతో అక్కడ ఉత్కంఠ వాతావరణం నెలకొంది. ఇదే సమయంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రానికి వస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునితారెడ్డిలు అక్కడికి చేరుకొని న్యాయం చేస్తామని భరోసా ఇవ్వడంతో దేవిసింగ్ టవర్ దిగి వచ్చాడు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

హుస్నాబాద్‌లో వ్యక్తి మిస్సింగ్

హుస్నాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త : హుస్నాబాద్ నియోజకవర్గం లోని కోహెడ మండలం ఆరెపల్లి గ్రామం(చందనాయక్‌తండా)కు చెందిన వాంకుడోతు మాన్‌సింగ్(25) పదిరోజులుగా కనిపించడం లేదని బావమరిది మాలోతు జగన్ ఇటీవల హుస్నాబాద్

అన్నారం పంచాయితీ కార్యదర్శిపై సస్పెన్షన్ వేటు

సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 13, ప్రభాతవార్త: గుమ్మడిదల మండలం అన్నారం గ్రామ పంచాయితీ కార్యదర్శిపై జిల్లా కలెక్టర్ సస్పెన్షన్ వేటు విధించారు. జిల్లా కలెక్టర్ శరత్ కథనం ప్రకారం... పంచాయితీ పరిధిలోని నిషేధిత ప్రభుత్వ భూమిలో ప్రైవేటు వ్యక్తులకు ఇంటి నంబర్లు కేటాయించిన పంచాయితీ కార్యదర్శి జిఎం సుదర్శన్‌ను తక్షణమే విధుల నుంచి సస్పెన్షన్ చేసూనత ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. పంచాయితీ కార్యదర్శి తన రక్త సంబంధీకులకు, ఓ వార్డు సభ్యుడి బంధువులకు ఇంటి నంబర్లు కేటాయించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేటతెల్లమయినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. పూర్తి స్థాయి విచారణ నిర్వహించి నివేదిక నలు సమర్పించాలని డిపిఓకు ఆదేశించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

కారెక్కిన కాంగ్రెస్ కార్యకర్తలు

బిఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

సదాశివపేట, నవంబరు 13, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు, చేపడుతున్న అభివృద్ధికి ఆకర్షితులపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్‌లో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నారని సంగారెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ అన్నారు. మండలంలోని మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ శ్రేణులు బండ శ్రీహరి వీరేశం, కుమ్మరి నరేష్‌లు తమ అనుచరులతో సోమవారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సమక్షంలో కారెక్కారు. కార్యక్రమంలో రైతు బంధు అధ్యక్షులు అమరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అరిఫోద్దిన్, సుధాకర్, శ్రీహరి, సుభాష్, మాచిరెడ్డి పల్ల మాజీ సర్పంచ్ సంగన్న, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, నాయకులు శ్రీరాములు గౌడ్, కాంతయ్య, యాదయ్య, హనుమంతరెడ్డి, శివయ్య, మల్లేశం, సుధీర్‌రెడ్డి, జానీ మియా, శేఖర్, భరత్‌కుమార్, జున్నుయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఐజన్ బాబు ఎంపిక

పుల్కల్, నవంబరు 13, ప్రభాతవార్త: మండలంలోని బస్వాపూర్‌లోని తెలంగాణ ఆదర్శ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరాలో సిఈసి కోర్సులు విద్యను అందుకుంటున్న సొజన్ బాబు రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి హెప్పిభ, పిడి రాజులు తెలిపారు. జిల్లా కేంద్రమైన సిద్దిపేటలో నిర్వహించిన అండర్ 19 బాలుర ఎంపికలో విద్యార్థి జొజన్ బాబు రాష్ట్ర స్థాయిలో పోటీలకు ఎంపికైయ్యాడన్నారు. రానున్న మాసంలో గుజరాత్‌లో జరిగే తాజీయస్థాయి పోటీల్లో సొజన్‌బాబు పోటీల్లో పాల్గొంటారన్నారు. కళాశాల విద్యార్థి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందని కళాశాల బాద్యులు ఆనందం వ్యక్తం చేశారు.

బిజెపిలో చేరిన యువకులు

బిజెపిలో చేరిన సంగారెడ్డి పట్టణ యువకులు

సదాశివపేట, నవంబరు 13, ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణానికి చెందిన 30 మంది యువకులు భారతీయ జనతా పార్టీలో చేరారు. పార్టీలో చేరిన యువకులను పార్టీ అభ్యర్థి పులిమామిడి రాజు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. బిజెపి అభ్యర్థిని శాసన సభ మెట్లు ఎక్కేలా తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు రవి శంకర్, నాయకులు కోవూరు సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసి బస్సు బైక్ ఢీ : వ్యక్తి తీవ్రగాయాలు

కంది, నవంబరు 13, ప్రభాతవార్త: మండల పరధిలోని మామిడిపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రగా గాయపడినట్లు సంగారెడ్డి రూరల్ పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం... కర్నాటక ఆర్టీసి బస్సు, సైకిల్ మోటారులు ఢీ కొనడంతో ద్విచక్ర వాహన చోదుకుడు గాయాలకు గురైనట్లు పేర్కొన్నారు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

బిఆర్ఎస్‌లో చేరిన చేర్యాల యువకులు

కంది, నవంబరు 13, ప్రభాతవార్త: మండలంలోని చేర్యాల గ్రామానికి చెందిన యువకులు సోమవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. చేర్యాల ప్రభాకర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరిన యువకులకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింత ప్రభాకర్ పార్టీ కండువాలు కప్పి కారెక్కించుకున్నారు.

సతీమణితో కలిసి చర్చిలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రార్థనలు

జహీరాబాద్ చర్చిలో అర్ధాంగితో కలిసి ప్రార్థనలు చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్

జహీరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త: పట్టణంలోని రెవరేర్డ్ జిబి గార్డెన్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చి, ఆల్వీపూర్ మెథడిస్ట్ చర్చి, ఎస్సిహెచ్ కాలనీలోని చర్చిలలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చి ప్రార్థనలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్‌తో పాటు చంద్రశేఖర్ సతీమణి ప్రమీల పాల్గొని ప్రార్థనలు చేశారు.

వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే

-కాంగ్రెస్ మండల బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్

కోట్‌పల్లి నవంబరు 13,ప్రభాతవార్త;

వచ్చేది తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం అని వికారాబాద్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని కోట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ బీసీసెల్ అధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. సోమవారం నాడు కోట్‌పల్లి మండల పరిధి లోని ఎన్నారం గ్రామంలో ఎన్నికల భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు గురించి ఇంటింటికి వెళ్ళి ప్రచారం నిర్వహించారు. ఈసం దర్భంగా అయన మాట్లాడుతూ. గత పది సంత్సరాల నుంచి తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు.గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులే తప్పా బీఆర్ఎస్ ఏమి చేయలేదన్నారు. తెలంగాణ నిరుద్యోగులకు ఉద్యోగలు ఇవ్వకుండా మోసం చేశార న్నారు.గత కాంగ్రెస్ పార్టీ హయంలో ప్రతి కుటుంబానికి ఇంది రమ్మ ఇల్లు మంజురు చేయడం జరిగిందన్నారు.పేదల కోసం ఇలాంటివి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత ఒక కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం ఇస్తామన్నాని నిరుద్యోగులను మోసం చేశారన్నారు. తెలంగాణలో రాష్ట్రంలో వికారాబాద్ ని యోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మె పరిస్థితి ప్రజలు లేరన్నారు. ఈకార్యక్రమంలో వెంక ట్‌రాం రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

లక్ష్మీమాత పూజల్లో పాల్గొన్న ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నరోత్తం

కిరాణ కొట్టులో లక్ష్మీదేవి పూజలు జరుపుకుంటున్న వ్యాపారులు

చిచ్చుబుడ్డలు కలుస్తున్న చిన్నారులు

లక్ష్మీదేవి పూజలు జరుపుకుంటున్న భక్తులు

భక్తి శ్రద్ధలతో దీపావళి వేడుకలు

జహీరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త: దీపవళి పండగను ఆదివారం పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు భక్తి శ్రద్ధలతో ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. వ్యాపార సముదాయాల్లో ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీమాత పూజల్లో వ్యాపారులతో పాటు రాజకీయ నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, కాంగ్రెస్, బిజెపి, బిఎస్‌పి శాసన సభ అభ్యర్థులు డాక్టర్ చంద్రశేఖర్, రామచందర్ రాజనర్సింహా, జంగం గోపి, ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ వై నరోత్తం, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, టిఎస్ ఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్‌లు పట్టణంలోని ఆయా వ్యాపార సముదాయాల్లో నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు. దీపావళిని పురస్కరించుకుని చిన్నా పెద్ద, ఆడ మగ తేడా లేకుండా ఆనందోత్సవాలతో, కేరింతలు కొడుతూ కాల్చిన టపాసులతో పట్టణం సందడిగా మారింది.

మనూర్‌లో..

మనూర్, నవంబరు 13, ప్రభాతవార్త: మండల కేంద్రమైన మనూర్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం దీపవళి పండగను ప్రజలు భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని వ్యాపార సముదాయాల్లో బ్రాహ్మణులు, జంగములు మంత్రాలు వల్లిస్తుండగా లక్ష్మీదేవికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుపుకున్నారు. ఇండ్లను, వ్యాపార సముదాయాలను రంగు రంగు విద్యుత్ దీపాలు, అరటి, చెరుకు, మామిడి ఆకులతో అందంగా అలంకరించుకున్నారు. చిన్నాపెద్ద, ఆడమగ తేడా లేకుండా కేరింతలు వేస్తూ పటాకులు కాలుస్తూ పండగను పసందుగా జరుపుకున్నారు.

నాగల్‌గిద్దలో..

నాగల్‌గిద్ద, నవంబరు 13, ప్రభాతవార్త: మండల కేంద్రమైన నాగల్‌గిద్దతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం దీపవళి పండగను పసందుగా ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని వ్యాపార సము దాయాలను, ఇండ్లను రంగులతో ముస్తాబు చేసుకుని రంగు రంగు విద్యుత్ దీపాలతో, పూలతో, అరటి, మామిడి ఆకులతో ముస్తాబు చేసుకున్నారు. వ్యాపార సముదాయాల్లో జంగములు, బ్రాహ్మణులు వేద మంత్రాలు వల్లిస్తుండగా లక్ష్మీదేవికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాల్లోని వాధులు పటాకుల మోతతో సందడిగా మారాయి.

పుల్కల్‌లో..

పుల్కల్, నవంబరు 13, ప్రభాతవార్త: ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం దీపవళి పండగను ప్రజలు ఆనందోత్సవాలతో, భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో సాయంత్రం వ్యాపార సముదాయాల్లో, ఇండ్లలో లక్ష్మీదేవి పూజలు జంగములు, వేద బ్రాహ్మణులు మంత్రాలు వల్లిస్తుండగా ప్రజలు పూజా కార్యక్రమాలు జరుపుకున్నారు. చౌటకూరు మండలంలోని సుల్తాన్‌పూర్, శివంపేట్, ఉప్పరి గూడెం, బద్రి గూడెం, బొమ్మరెడ్డి గూడెం, సరాపల్లి తదితర గ్రామాల్లో పండగను పురస్కరించి పూజలు, చిన్నారులు పటాకులు కాలుస్తూ సంబరాలను ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని ఇండ్ల ముందు దీపాలు వెలిగించడంతో కాలనీలు, వాడలు దగ దగ మంటూ మెరిసాయి.

ఆనంద్‌ను గెలిపించి జీవితంలో ఆనందం నిలుపుకోండి

ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ సబిత

వికారాబాద్,నవంబరు 13, ప్రభాతవార్త :

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్‌ను గెలిపించి మీ జీవితాల్లో ఆనందం నిలుపుకోవాలని ఎమ్మెల్యే ఆనంద్ సతీమణి డాక్టర్ సబిత అన్నారు. సోమవారం నాడు వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని గిరిగేట్‌పల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించి కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.బీఆర్ఎస్ ప్రభుత్వం హ యాంలోని రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు.వికారాబాద్ అంటేనే వికా రంగా ఉండేదని ఎమ్మెల్యేగా ఆనంద్ గెలుపొందాకనే ఎంతో అభివృద్ధి జరిగింద న్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల కోసం గత పాలకులు కనీస ప్రయత్నం కుడా చేయలేద న్నారు. ఎమ్మెల్యే ఆనంద్ గెలిచాక ప్రభుత్వ మెడికల్ కళాశాలను వికారాబాద్‌లో ఏర్పాటు చేయడం జరిగిందని అమె గుర్తు చేశారు. అత్యవసర సేవలు సైతం వికారాబాద్‌లోని ప్రభుత్వం మెడికల్ కళాశాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి అయిన మెతుకు ఆనంద్ భారీ మోజార్టీతో గెలిపించాలని అమె కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లంక పుష్పలత రెడ్డి, మోముల స్వాతి తదితరులు పాల్గొన్నారు.

గిరిగేట్‌పల్లిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ సబిత

అన్నారంలో విద్యుత్ స్తంభం పడిపోయిన దృశ్యం

విద్యుత్ స్తంభం పడిపోయినా పట్టించుకోరా...

పాపన్నపేట, నవంబరు 13, ప్రభాతవార్త: మండల పరిధిలోని అన్నారం గ్రామంలో విద్యుత్ స్థంభం పడిపోయినా అధికారులకు పట్టకపోవడం పట్ల గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని జన్ములవాడలో ఆదివారం విద్యుత్ స్థంభం పడిపోయింది. విద్యుత్ స్థంభం కింద పడిపోవడంతో కేబుల్ నేలకు తాకుతోంది. కేబుల్ ఎక్కడైనా తెగి ఉంటే ప్రమాదం జరిగే అవకాశాలు మెండుగా ఉండేవి, అటు ఇటుగా తీరిగానే పశువులు, మూగజీవాలు కేబుల్‌పై నుంచి వెళ్లిన క్రమంలో కేబుల్ తెగిపోతే ప్రాణ నష్టం జరిగే అవకాశాలు ఉంటాయని గ్రామస్థులు భయాందోళను చెందుతున్నారు. సబ్ ఇంజనీర్ సాయి కుమార్‌ను ఈ విషయమై వివరణ కోరగా కొత్త స్థంభం బిగించాల్సిందిగా కాంట్రాక్టర్‌కు సూచించామన్నారు.

బిఆర్ఎస్‌ను బొంద పెట్టడం ఖాయం

-బిజెపి మండల ఇంచార్జి వేణుమాధవ్

సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి మండల ఇంచార్జి నెమలికొండ వేణుమాధవ్

కొండాపూర్, నవంబరు 13, ప్రభాతవార్త: ఈ నెల 30వ తారీఖున జరిగే శాసన సభ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ప్రజలు బొంద పెట్టడం తథ్యమని మండల భారతీయ జనతా పార్టీ ఇంచార్జి నెమలికొండ వేణుమాధవ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని అనంత సాగర్‌లో సత్య వివాహ వేదికలో మండల బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మండల పార్టీ అధ్యక్షులు ఆకుల సాయికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వేణుమాధవ్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ సంగారెడ్డి నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థి పులిమామిడి రాజు విజయం తథ్యమన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు పార్టీ అభ్యర్థి విజయానికి సైనికుల్లా పనిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకుపోవాలన్నారు. బిజెపి అధికారంలోకి రాగానే బిసి ముఖ్యమంత్రి అవుతారన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రభాకర్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ తెనుగు రమేష్, బోయిని ప్రభాకర్, రాములు, వెంకటేశం, సందీప్, వీర ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

తూంకుంట మున్సిపాల్టీలో కాంగ్రెస్ రోడ్‌షో

తూంకుంట మున్సిపాల్టీలో జరిగిన రోడ్‌షోలో మాట్లాడుతున్న మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్, పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి,రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, జైపాల్‌రెడ్డి తదితరులు

శామీర్‌పేట, నవంబరు 13, ప్రభాతవార్త

తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ గ్రామాలలో (వివిధ వార్డులలో) మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్ పర్యటించి రోడ్‌షో నిర్వహించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. సోమవారం శామీర్‌పేట మండల తూంకుంట మున్సిపాల్టీలోని ఉప్పరిపల్లి, అంతాయిపల్లి,బిట్స్‌కాలనీ, మందాయిపల్లి, పోతా యిపల్లి, ఎలిగలగూడ, దేవరయాంజాల్, శివశివాని కాలనీ, తూంకుంట గ్రామా ల్లో కాంగ్రెస్ పార్టీ రోడ్‌షో, ఇంటింటి ప్రచారాన్ని వజ్రేశ్‌యాదవ్ నిర్వహించారు. తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామా ల్లో కాంగ్రెస్ రోడ్‌షో, ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో ఆయనతో పాటు మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయ కులు నక్క ప్రభాకర్‌గౌడ్, మరి కొందరు కాంగ్రెస్ నాయకులు, యువకులు, మహి ళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగ పాల్గొన్న మేడ్చల్ కాంగ్రెస్ అభ్య ర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ ప్రజలు మార్పు కోరుతున్నారని, కాంగ్రె స్ పార్టీకి గ్రామాల్లో అపూర్వ స్పందన వస్తుందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింట పర్యటించి కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించటం జరుగుతుందన్నారు. దళితులు 40ఏళ్ల నుంచి భూములు సాగు చేసుకుంటున్నా ప్రభుత్వం పట్టాలు ఇవ్వలేదన్నారు. మున్సిపాల్టీ లో ఇండ్లు నిర్మించుకోవాలన్నా ఇబ్బందికరంగ మారిందని అవినీతి కొనసాగుతుం దన్నారు.

ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం

-మర్రి నిరంజన్ రెడ్డి

ఆదిభట్ల నవంబరు13,ప్రభాతవార్త :పార్టీ నాయకులు ,కార్య కర్తలు సమన్వయంతో పని చేస్తూ ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ పార్టీకి అధిక మెజార్టీ తీసుకువచ్చేలా కృషి చేయాలని సీనియర్ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం ఆదిభట్ల పరిధిలోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావే శంలో మాట్లాడు తూ....కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నాయకు లు,కార్యకర్తలు ప్రజల్లో ఉండీ స్వచ్ఛందంగా కృషి చేస్తున్నారని ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న వ్యతిరేక విధానాలను గుర్తిస్తూ కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఇతర పార్టీ నుండి కాంగ్రెస్ వైపు ఎంతోమంది నాయకులు కార్యకర్తలు వచ్చి చేరుతున్నారని గుర్తు చేశారు.బీఆర్ఎస్ నాయకులు ఎన్ని చెప్పినా ప్రజలు వినే పరిస్థితిలో లేరని అన్నారు.డిసెంబర్ 3న రాష్ట్రంలో ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుందని ప్రభుత్వం ఏర్పడ్డాక నిరుపేదల సంక్షేమ కోసం ప్రథమ సంతకం ఉంటుందని పేర్కొ న్నారు.సమ సమాజ నిర్మాణం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ మన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ప్రజలు చైతన్యవంతమై కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్ పథకాలకు ప్రజల ఆదరణ మెండు

-మండల ఎస్సి సెల్ ప్రెసిడెంట్ తలారి వెంకటయ్య

బంట్వారం,నవంబరు 13,(ప్రభాతవార్త) :

నేడు రాష్ట్రంలో జరుగుతున్న సాదరణ ఎన్నికల ప్రచారంలో కాంగ్రేస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలకు ప్రజల నుండి ఆదరణ మెండుగా లభిస్తుందని మండల ఎస్సి సెల్ ప్రెసిడెంట్ తలారి వెంకటయ్య పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని మంగ్రాస్‌పల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఏ గ్రామానికి వెళ్ళిన ప్రజలు కాంగ్రేస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో ఎంతో ఉత్సహంతో ముందుకు వస్తున్నారని చెప్పారు. ఇందుకు సోనియా గాంధీ హామి ఇచ్చిన ఆరు గ్యారంటీలే తమకు ఎంతో ఉత్తేజ ఇచ్చిందని ప్రజలు పేర్కొంటున్నారని తెలియ జేశారు. జిల్లా యువజన విభాగం కార్యదర్శి హరిశ్వర్‌రెడ్డి, సీనియర్ నాయకులు పురుషోత్తం రెడ్డి, శాఖం రాములు, నర్సిములు, వీరేశం, ఇషాఖ్, పంది వెంకటయ్య పాల్గొన్నారు.

కరీంపూర్ ప్రజలంతా బీఆర్ఎస్ వైపే

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సుందరి అనిల్

కోట్‌పల్లి,నవంబరు 13, ప్రభాతవార్త :

వికారాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్న గెలుపులో కరీంపూర్ ప్రజలంతా ముందుంటారని కోట్‌పల్లి మం డల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుందరి అనిల్ అన్నా రు. సోమవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని కరీంపూర్ గ్రామంలో ఎన్నికలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ... ప్రజలను ఇబ్బంది పెట్టె వారిని కాకుండా ప్రజలతో ఉండే ఎమ్మె ల్యే మెతుకు ఆనంద్‌కు ఓటు వేసి గెలిపించాలన్నారు. మన ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. రైతులకు రైతుబంధు, రైతుబీమా, పేదల పెళ్ళిల కోసం కళ్యాణాలక్ష్మి,షాదిముభారక్,వృద్దులకు వికాలాం గులకు పింఛన్లు,ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథ కాలు ప్రవేశ పెట్టిన ఘనత ఒక మన ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గ్రామస్థులు అందరూ కారు గుర్తుకు ఓటు వేసి మెతుకు ఆనంద్‌ను మళ్ల రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపిం చేంతవరకు నిద్రపోమని అన్నారు. వికారాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని వారు దీమా వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాదత్, పార్టీ నాయకులు పాల్గోన్నారు.

కాంగ్రెస్ చేరిన మాజీ ఎంపిటిసి సందని

యాచారం నవంబరు13,ప్రభాతవార్త :

నల్లవెల్లి మాజీ ఎంపిటిసి సందని మల్‌రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.అనంతరం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మల్‌రెడ్డి రంగారెడ్డి పర్యటించారు. నాయకులు, కార్యకర్తలు,మహిళలు మల్‌రెడ్డి ఘనస్వాగతం పలికారు.అనంతరం మాజీ ఎంపి పిలు రాచర్ల వెంకటేశ్వర్లు,రమావత్ జ్యోతి శ్రీనివాస్ నాయక్,పార్టీ మండల అధ్యక్షుడు మస్కి నరసింహలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మల్‌రెడ్డి మట్లాడు తూ...కాంగ్రెస్ పార్టీ అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజల కు వివరించారు. గులాం సందని కాంగ్రెస్‌లోకి రావడంతో మరింత బలం చేకూ రిందని త్వరలో ఇతర పార్టీల నాయకలు,కార్యకర్తలు ఎంతోమందికి కాంగ్రెస్ పార్టీలో చేరే ఆసక్తి ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మల్‌రెడ్డి గెలుపును ఎవరూ ఆపలేరు

-సభావత్ మధుకర్ నాయక్

యాచారం నవంబరు13,ప్రభాతవార్త :

మల్‌రెడ్డి రంగారెడ్డి గెలుపును ఎవరూ అపలేరని సభావత్ మధుకర్ నాయక్ పేర్కొన్నారు. మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి ప్రచారంలో భాగంగా మల్‌రెడ్డి రంగారెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా మల్‌రెడ్డి గెలుపు కోసం మధుకర్ స్వయం గా 30వ తేది వరకు పాదరక్షకములు లేకుండా మాంసం,మధ్యం మనేస్తు పాక్షిక ఉపవాస దీక్ష చేపట్టారు.గెలుపే లక్ష్యంగా స్వచ్ఛందంగా నిజాయితీగా దీక్ష చేస్తున్నట్లు తెలిపారు. అనం తరం పార్టీ కోసం నిరంతరం శ్రమం చే మధుకర్‌ను మల్‌రెడ్డి రంగారెడ్డి శాలువాతో సన్మాంచి అభినం దనలు తెలిపారు.ఈ సందర్భంగా మల్ రెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ అంటే ఎంతో విలువలతో కూడుకున్నదని త్యాగాలకు నిదర్శనమని గుర్తు చేశారు.మధుకర్ లాంటి యువకులు సమాజంలో ఉండి చైతన్య పరుస్తూ నిజాయితీగా పార్టీ కోసం పని చేసే వాళ్లకు కాంగ్రెస్ పార్టీలో సముచిత న్యాయం ఉంటుందని మనంతరం నిజాయితీగా పార్టీ కోసం కృషి చేయాలని కోరారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

పెద్దేముల్, నవంబరు 13, ప్రభాతవార్త:

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. మానవసేవే మాదవసేవ అన్న చందంగా బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తు భరోసా కల్పిస్తున్నారు. పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన కూరటి లక్ష్మయ్య మృతి చెందడంతో బాధిత కుటుంబానికి పెద్దేముల్ ఎప్ఎస్సిఎస్ డైరెక్టర్ ఎస్.నారాయన్‌రెడ్డి రూ.5 వేలు, ముదిరాజ్ సంఘం తర పున హన్మాపూర్ మాజీ సర్పంచ్ లొంక నర్సిములు రూ.4వేలు అందజేసారు. మంబాపూర్ గ్రామానికి చెందిన వడ్డె చ